శుక్రవారం
26- 09- 2025
విజయనగరం : ప్రచురణ
సంపుటి : 02 సంచిక : 217
పేజీలు : 04, వెల రూ. 2రూ/
ఎడిటర్ : మజ్జి శివ కుమార్..

Published by :
Vizianagaram, Visakhapatnam, Srikakulam, Parvathipuram manyam, Anakapalli, Kurnool, Alluri, Guntur, Vijayawada, East & West Godavari, Tirupathi, Hyderabad

www.prajaswamyamtelugudaily.com
స్థాపితం : 2008
RNI No. APTEL/2008/24928
Postal Registration No. : VZM/22/2020-2022
Period of Renewal. : 01-01-2023 to 31-12-2025

ప్రజాస్వామ్యం
తెలుగు దినపత్రిక
PRAJASWAMYAM TELUGU DAILY (ANDHRA & TELANGANA)

న్యూస్ పేపర్స్ యాజమాన్యానికి శుభవార్త

అతి తక్కువ ధరలకే బ్లాక్ అండ్ వైట్, మల్టీకలర్ దినపత్రికలు, వార పత్రికలు, పక్ష పత్రికలు మరియు మాస పత్రికలు ప్రింటింగ్ చేయబడును
ట్రాన్స్‌పోర్ట్ సదుపాయం కలదు
ఇట్లు
ప్రజాస్వామ్యం తెలుగు దినపత్రిక ప్రింటింగ్ యూనిట్
Cell : 93470 64455

జీఎస్టీ సంస్కరణలపై స్పందించిన సీఐఐ వెస్టర్న్ రీజియన్ అధ్యక్షుడు బాగ్లా

జీఎస్టీ సంస్కరణలు పరిశ్రమలకు పన్ను దాఖలును సరళీకృతం చేశాయన్న బాగ్లా

కొత్త చట్టం కింద ప్రభుత్వం రెండు ప్రధాన మార్పులను చేపట్టిందని వెల్లడి

భారత ఆర్థిక వ్యవస్థ వేగంవంతమైన వృద్ధి పథంలో ఉందని వ్యాఖ్య

ఢిల్లి : ఇటీవలి జీఎస్టీ సంస్కరణలు పరిశ్రమలకు పన్ను దాఖలును సరళీకృతం చేశాయని, తద్వారా మిగతా..2లో

నేను భారత్‌కు పెద్ద అభిమానిని, ఆ దేశమంటే చాలా ఇష్టం : అమెరికా మంత్రి

భారత్‌తో ఇంధన వాణిజ్యాన్ని మరింత పెంచుకోవడానికి ఎదురు చూస్తున్నామని వ్యాఖ్య

అద్భుతమైన మిత్ర దేశం భారత్‌తో ఇంధన సహకారాన్ని విస్తరించుకోవాలన్న మంత్రి

న్యూఢిల్లీపై పెనాల్టీలు విధించాలని అమెరికా కోరుకోవడం లేదన్న క్రిస్ రైట్

ఢిల్లి : భారత్‌కు తాను పెద్ద అభిమానినని, ఆ దేశమంటే తనకు చాలా ఇష్టమని అమెరికా ఇంధన శాఖ మంత్రి క్రిస్ రైట్ అన్నారు. ప్రపంచంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న, అతిపెద్ద ప్రజాస్వామ్య మిగతా..2లో

అంగరంగ వైభవంగా ప్రారంభమైన మెగా డీఎస్సీ ఉత్సవ్ సభ..

★ 1994 నుంచి 2025 మధ్య 14 డీఎస్సీలను సీఎం చంద్రబాబు ప్రభుత్వంలో నిర్వహించారు.

★ దీంతో 1,96,619 టీచర్ పోస్టులను భర్తీ చేసిన ఘనతను తెలుగుదేశం, కూటమి ప్రభుత్వాలు దక్కించుకున్నాయి.

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిర్వహిస్తున్న మెగా డీఎస్సీ ఉత్సవ్ సభకు సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేశ్ సహా పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అసెంబ్లీ నుంచి బయలుదేరారు. మొత్తం 7 ప్రత్యేకమై బస్సులో సభా ప్రాంగణానికి

తిరుమలలో ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ప్రారంభం

- ఏఐతో రద్దీ నియంత్రణ

- ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్‌తో కలిసి శ్రీవారిని దర్శించుకున్న సీఎం
- తిరుమలలో వేంకటాద్రి నిలయాన్ని ప్రారంభించిన ఉపరాష్ట్రపతి, సీఎం
- ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ప్రారంభించిన చంద్రబాబు

వివరాలు 2లో..

అమరావతి : తిరుమలలో భక్తుల సౌకర్యార్థం మరో రెండు ప్రధాన ప్రాజెక్టులను ప్రారంభించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ చేతుల మీదుగా వేంకటాద్రి నిలయం పీఏసీ-5 వసతి సముదాయం ప్రారంభమయ్యాయి. ఈ రెండు ప్రాజెక్టులు భక్తుల దర్శన అనుభవాన్ని

సీఎంను 'కుప్పం ఎమ్మెల్యే' అన్న వైసీపీ ఎమ్మెల్సీ... మండలిలో రగడ

- సీఎం చంద్రబాబును 'కుప్పం ఎమ్మెల్యే' అని పిలిచిన వైసీపీ సభ్యుడు రమేశ్ యాదవ్
- తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన టీడీపీ ఎమ్మెల్సీలు... క్షమాపణ చెప్పాలని డిమాండ్
- వివాదాస్పద వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించిన ఛైర్మన్
- జగన్‌ను 'పులివెందుల ఎమ్మెల్యే' అనడానికి ప్రతిగా వైసీపీ కౌంటర్
- ఇకపై మంత్రులను నియోజకవర్గాల పేర్లతోనే పిలుస్తామని స్పష్టీకరణ

97 తేజస్ యుద్ధ విమానాల కొనుగోలుకు డీల్ 62 వేల 370 కోట్లతో ఒప్పందం

- 64శాతం దేశీయంగా తయారైనవే ఉంటాయన్న రక్షణశాఖ
- 2027-28 నుంచి నూతన యుద్ధవిమానాలను అందించనున్న హెచ్ఏఎల్

ఢిల్లి : వైమానిక దళం కోసం 97 తేజస్ తేలికపాటి యుద్ధ విమానాల కొనుగోలుకు హిందూస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ తో కేంద్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. 97 యుద్ధ విమానాల కొనుగోలుకు ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ ఆమోదించిన నెల రోజుల తర్వాత తో రక్షణశాఖ ఒప్పందంపై సంతకం చేసింది. ఇందులో 68 సింగిల్ సీట్? ఫైటర్ ఎయిర్?క్రాఫ్ట్? కాగా మరో 28 ట్విన్? సీట్? విమానాలు ఉన్నాయి. 2021లో 48 వేల కోట్ల రూపాయల విలువైన 83 తేజస్ యుద్ధ విమానాల కొనుగోలుకు తో రక్షణ శాఖ ఒప్పందం చేసుకుంది. తాజాగా చేసుకున్న ఒప్పందం రెండోది. 97 తేజస్-లను 62 వేల 370 కోట్లతో రక్షణ శాఖ కొనుగోలు చేయనుంది. ఈ యుద్ధ విమానాల్లో ఆధునిక ఫీచర్లైన స్వయం రక్షా కవచ్, నియంత్రణ వ్యవస్థలు

కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఉంది..

పార్టీ నేతలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్

స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపు

అందరితో మమేకం కావాలని, గెలుపు గుర్రాలకు పోటీకి అవకాశం కల్పించాలన్న కేటీఆర్

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత నెలకొందని, తెలంగాణ ప్రజానీకం మిగతా..2లో

వెనుకబడిన వర్గాల కోసం 'మోస్ట్ బ్యాక్‌వర్డ్ జస్టిస్ మేనిఫెస్టో'

- బిహార్ అసెంబ్లీ ఎన్నికల వేళ రాహుల్ గాంధీ కీలక ప్రకటన
- 'బీజేపీ అబద్ధాలు చెబుతోంది. దారి మళ్లించే కుట్రలు చేస్తోంది.

ఢిల్లి : బిహార్ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ మోస్ట్ బ్యాక్?వర్డ్ జస్టిస్ మేనిఫెస్టో విడుదల చేశారు. వెనుకబడిన వర్గాలను బలోపేతం చేయడం, వారి భాగస్వామ్యాన్ని పెంచడమే దీని ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేశారు. 'బీజేపీ అబద్ధాలు చెబుతోంది. దారి మళ్లించే కుట్రలు చేస్తోంది. కాంగ్రెస్ మాత్రం వెనుకబడిన, దళిత, గిరిజన, మైనారిటీ వర్గాలకు పూర్తి హక్కులు కల్పించడంలో కట్టుబడి ఉంది. బిహార్‌లో వెనుకబడిన వర్గాలను బలోపేతం చేసి, వారి భాగస్వామ్యాన్ని పెంచడానికి మేం ఈ మేనిఫెస్టో తీసుకొస్తున్నాం. ఈ వర్గాల ప్రగతికి విద్యే అత్యుత్తమ మార్గం. అందుకే విద్యా రంగంలో వారికి మరింత అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక నిర్ణయాలు తీసుకున్నాం' అని రాహుల్ గాంధీ రాసుకొచ్చారు. మిగతా..2లో

సచివాలయంలో ఉద్యోగులతో కలిసి బతుకమ్మ ఆడిన కొండా సురేఖ, సీతక్క

- 'ఒక్కేసి పువ్వేసి చందమామ' అంటూ మహిళా ఉద్యోగులతో బతుకమ్మ ఆడిన మంత్రులు
- బతుకమ్మలను పేర్చి ఇళ్ల నుంచి తీసుకువచ్చిన ఉద్యోగినులు
- గడ్డం సంతోష్ రూపొందించిన బతుకమ్మ పాటను ఆవిష్కరించిన మంత్రులు

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, ధనసరి సీతక్క సచివాలయంలో మహిళా ఉద్యోగులతో కలిసి బతుకమ్మ ఆడారు.

భారీ వర్షం సూచన.. అన్ని జిల్లాల కలెక్టర్లకు సీఎం రేవంత్ రెడ్డి హై అలెర్ట్

హైదరాబాద్: రాష్ట్రంలో రానున్న రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయనే వాతావరణ శాఖ అంచనాల నేపథ్యంలో అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అప్రమత్తం చేశారు. అన్ని కలెక్టర్లు హై అలెర్ట్ గా ఉండి పరిస్థితిని సమీక్షించాలని సూచించారు. అవసరమైతే ముందుగానే ప్రజలను ఖాళీ చేయించి, పునరావాస కేంద్రాలను తరలించాలని సూచించింది. అన్ని కాజ్ వేలను పరిశీలించి రోడ్లపైకి వరద నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి ముందస్తుగా ట్రాఫిక్ ను నిలిపివేయాలన్నారు. విద్యుత్ శాఖ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని అంతరాయం లేకుండా కరెంట్ సరఫరా ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. వేలాడే వైర్లను తొలగించడంతో పాటు, ఎలాంటి ప్రాణాపాయం జరగకుండా చూడాలన్నారు. దసరా సెలవులు ఉన్నప్పటికీ విద్యాసంస్థలు కూడా వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షం కురిసే సమయంలో అనవసరంగా జనం రోడ్లపైకి రావొద్దని సూచించారు. హైదరాబాద్‌లో జీహెచ్ఎంసీ, హైడ్రాతో పాటు, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు అప్రమత్తంగా ఉండాలి.

హైదరాబాద్‌లో బతుకమ్మ ఉత్సవాలు.. గిన్నిస్ రికార్డ్ లక్ష్యంగా 29న వేడుకలు..

హైదరాబాద్ : ఈ నెల 29న గిన్నిస్ వరల్డ్ రికార్డ్ లక్ష్యంగా సరూర్‌నగర్ స్టేడియంలో నిర్వహించ తలపెట్టిన బతుకమ్మ వేడుకలను విజయవంతం చేయాలని, ఆ దిశగా ఏర్పాట్లు చేయాలని మంత్రులు జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, సీతక్క అధికారులను ఆదేశించారు. గురువారం సచివాలయంలో అధికారులతో మంత్రులు సమీక్ష నిర్వహించారు. సమీక్షలో మంత్రులు మాట్లాడుతూ.. ఈ నెల 27న ట్యాంక్‌బండ్ పై బతుకమ్మ కార్నివాల్, 28న బైక్, సైకిల్ ర్యాలీలు, 29న సరూర్‌నగర్ స్టేడియంలో 10 వేల మంది మహిళలతో బతుకమ్మ గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు, 30న ట్యాంక్ బండ్‌పై సద్దుల బతుకమ్మ కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు, దీనికి అనుగుణంగా ప్రతిష్ఠాత్మకంగా సన్నాహాలు జరగాలని సూచించారు. ట్యాంక్‌బండ్ పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణ, రోడ్ల మరమ్మతులు చేపట్టాలని, ట్యాంక్ బండ్‌తో పాటు పీవీ మార్గ్, సచివాలయం, సరూర్ నగర్ స్టేడియం పరిసర ప్రాంతాలన్నింటినీ విద్యుత్ దీపాలతో అలంకరించాలన్నారు.

బతుకమ్మల నిమజ్జనం

బతుకమ్మలను నిమజ్జనం చేసే ప్రాంతాల్లో ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని అలర్ట్ చేశారు. మహిళలకు సౌకర్యాలు కల్పించాలని వారు అధికారులకు దిశానిర్దేశం చేశారు. పండగ ప్రాశస్త్యానికి అద్దం పట్టేలా హైదరాబాద్‌లో చారిత్రక ప్రదేశాలతో పాటు ప్రధాన జంక్షన్లను అందమైన ఆకృతులతో, విద్యుత్ దీపాలతో అలంకరించాలి, వైభవోపేతంగా నిర్వహించాలని ఆదేశించారు. పర్యాటక, సాంస్కృతిక, జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, పోలీస్, ట్రాన్స్‌కో, ఇతర శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. మిగతా..2లో

మొదటి పేజి తరువాయి

జీఎస్టీ సంస్కరణలపై స్పందించిన సీఐఐ వెస్టర్న్ రీజియన్ అధ్యక్షుడు బాగ్లా

దేశంలో వ్యాపార సౌలభ్యాన్ని పెంచుతాయని కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సీఐఐ) పశ్చిమ ప్రాంత అధ్యక్షుడు రిషి కుమార్ బాగ్లా గురువారం పేర్కొన్నారు. న్యూఢిల్లీలో జరిగిన సీఐఐ సదస్సు సందర్భంగా ఆయన ఐఏఎన్ఎస్‌తో మాట్లాడుతూ, నూతన విధానం కింద ప్రభుత్వం రెండు ప్రధాన మార్పులు చేపట్టిందని బాగ్లా గుర్తు చేశారు. "మొదటిది, పన్ను శ్లాబులను రెండుకి తగ్గించారు. దీనివల్ల వస్తువులు గణనీయంగా చౌకగా మారడంతో పాటు వినియోగదారులకు మరింత అందుబాటులోకి వచ్చాయి. రెండవది, జీఎస్టీ 2.0లో ప్రభుత్వం పరోక్ష పన్ను వ్యవస్థను మరింత సరళీకృతం చేసింది. ఇది పన్ను దాఖలును సులభతరం చేయడంతో పాటు వ్యాపార సౌలభ్యాన్ని ప్రోత్సహిస్తుంది" అని ఆయన అన్నారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థ వేగవంతమైన వృద్ధి పథంలో ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. రహదారులు, విమానాశ్రయాలు, గ్రామీణ ప్రాంతాల అనుసంధానం వంటి మౌలిక సదుపాయాలలో ప్రభుత్వం పెట్టుబడులను పెంచుతోందని బాగ్లా తెలిపారు. ఇది ఉపాధిని పెంచడంతో పాటు ఆర్థిక వనరులను సృష్టిస్తుందని ఆయన పేర్కొన్నారు.

సచివాలయంలో ఉద్యోగులతో కలిసి బతుకమ్మ ఆడిన కొండా సురేఖ, సీతక్క

'ఒక్కేసి పువ్వేసి చందమామ' అంటూ బతుకమ్మ పాటలు పాడుతూ ఉత్సాహంగా పాల్గొన్నారు. పలువురు మహిళా ఉద్యోగులు తమ ఇళ్ల నుంచి బతుకమ్మలను అందంగా పేర్చి సచివాలయానికి తీసుకువచ్చారు. మంత్రులు కొండా సురేఖ, సీతక్క పక్కపక్కనే నిలబడి బతుకమ్మ ఆడి సందడి చేశారు.

బతుకమ్మ పాట ఆవిష్కరణ

ప్రముఖ గాయకుడు గద్దం సంతోష్ రూపొందించిన బతుకమ్మ పాటను సచివాలయంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, సీతక్క, కొండా సురేఖ ఆవిష్కరించారు. కాంగ్రెస్ ప్రజాపాలనపై సంతోష్ రూపొందించిన ఈ బతుకమ్మ పాటను మంత్రులు ప్రశంసించారు. "కాంగ్రెస్ పాలన కష్టాలను బాపింది ఉయ్యాలో" అంటూ రూపొందించిన ఈ పాట ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

హైదరాబాద్‌లో బతుకమ్మ ఉత్సవాలు.. గిన్నిస్ రికార్డ్ లక్ష్యంగా 29న వేడుకలు..

జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు ఘన సన్మానం

స్టేడియంలో పది వేల మందితో వేడుకలు..

సరూర్‌నగర్ స్టేడియంలో ఈ నెల 29న పది వేల మందితో బతుకమ్మ వేడుకలు, 63 అడుగుల ఎత్తైన బతుకమ్మను ఏర్పాటు చేసి గిన్నిస్ బుక్ రికార్డుల్లో చేర్చేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని మంత్రులు సూచించారు. స్వయం సహాయక సంఘాలకు చెందిన మహిళలను తరలించే బాధ్యతను సెర్ఫ్ అధికారులు తీసుకోవాలని, దీనికి తోడు మిగిలిన వారిని తీసుకువచ్చేందుకు హైదరాబాద్, రంగారెడ్డి, యాదాద్రి కలెక్టర్లు సమన్వయం చేసుకోవాలని చెప్పారు. జానపద, గిరిజన కళాకారుల మధ్య వేలాదిమంది మహిళలు బతుకమ్మలను ఊరేగింపుగా తీసుకెళ్లి ట్యాంక్‌బండ్?లో నిమజ్జనం చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. మహిళా స్వయం సహాయక బృందాల సభ్యులు, ప్రభుత్వ ఉద్యోగులు, ఐటీ ఉద్యోగులు, హైదరాబాద్ నగర వాసులు పెద్ద ఎత్తున బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొని విజయంతం చేయాలని మంత్రులు పిలుపునిచ్చారు. ఈ సమీక్షలో రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్ పర్సన్ బండ్లు శోభ రాణి, సెర్ఫ్ సీఈఓ దివ్య దేవరాజన్, పర్యాటక అభివృద్ధి సంస్థ ఎండీ వల్లూరు క్రాంతి, భాషా, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఉంది..

బీఆర్ఎస్, కేసీఆర్ వైపు చూస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈరోజు పార్టీ నేతలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించిన ఆయన మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో సన్నాహక సమావేశాలు ఏర్పాటు చేయాలని నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లను ఆదేశించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలని ఆయన అన్నారు. అందరితో మమేకం కావాలని, గెలుపు గుర్రాలకు పోటీకి అవకాశం కల్పించాలని కేటీఆర్ సూచించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయలేదని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలు, స్థానిక సమస్యలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అన్నారు. పల్లె ప్రగతి పేరిట గ్రామీణ ప్రాంతాల్లో బీఆర్ఎస్ హయాంలో చేసిన కార్యక్రమాలు, వాటి ఫలితాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అన్నారు. ప్రస్తుతం పల్లెల్లో నెలకొన్న పరిస్థితిని కూడా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. బతుకమ్మ పండుగకు కూడా రాష్ట్ర ప్రభుత్వం సరైన ఏర్పాట్లు చేయలేదని, తెలంగాణ సంస్కృతి పట్ల కాంగ్రెస్ నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని కేటీఆర్ ఆరోపించారు. స్థానికంగా బీఆర్ఎస్ నేతలు బతుకమ్మ కోసం ఏర్పాట్లు చేయాలని సూచించారు.

అంగరంగ వైభవంగా ప్రారంభమైన మెగా డీఎస్సీ ఉత్సవ్ సభ..

వెళ్లారు. ఈ నేపథ్యంలో కాసేపు బస్సు డ్రైవింగ్ సీట్‌లో కూర్చుని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సందడి చేశారు. జిల్లాల వారీగా నేతలకు బస్సులు కేటాయింపు చేశారు. అనంతరం సభా ప్రాంగణానికి ముఖ్యమంత్రి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ సహా మంత్రులు, ఎమ్మెల్యేలు చేరుకున్నారు. ఈ నేపథ్యంలో ప్రజల ఉత్సాహ ధ్వనుల మధ్య సభ ప్రారంభమైంది. డీఎస్సీలో టీచర్లుగా ఎంపికైన 15,941 మంది అభ్యర్థులకు సీఎం నియామక పత్రాలు అందజేయనున్నారు. అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ ఫైలుపై తొలి సంతకం చేసిన సీఎం చంద్రబాబు తన మాట నిలబెట్టుకున్నారని టీడీపీ వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. 1994 నుంచి 2025 మధ్య 14 డీఎస్సీలను సీఎం చంద్రబాబు ప్రభుత్వంలో నిర్వహించారు. దీంతో 1,96,619 టీచర్ పోస్టులను భర్తీ చేసిన ఘనతను తెలుగుదేశం, కూటమి ప్రభుత్వాలు దక్కించుకున్నాయి. 2025 ఏడాదిలో మెగా డీఎస్సీ ప్రక్రియను 150 రోజుల్లో మంత్రి నారా లోకేష్ పూర్తి చేశారు. 106 కేసులతో మెగా డీఎస్సీ ప్రక్రియను అడ్డుకునేందుకు యత్నించినా అడ్డంకులను అధిగమించి డీఎస్సీ ప్రక్రియను విజయవంతంగా చేపట్టడంపై అభ్యర్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అన్ని జిల్లాల నుంచి నియామక పత్రాలు అందుకునేందుకు కుటుంబసభ్యులతో కొత్తగా రిక్రూట్ అయిన టీచర్లు తరలివచ్చారు.

నేను భారత్‌కు పెద్ద అభిమానిని, ఆ దేశమంటే చాలా ఇష్టం : అమెరికా మంత్రి

దేశమైన భారత్‌తో ఇంధన వాణిజ్యాన్ని మరింతగా పెంచుకోవడానికి ఎదురు చూస్తున్నామని ఆయన పేర్కొన్నారు. న్యూయార్క్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తమ అద్భుత మిత్ర దేశమైన భారత్‌తో అమెరికా ఇంధన సహకారాన్ని విస్తరించుకోవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రస్తుతం భారత్ మరో అంశంలో చిక్కుకుందంటూ, రష్యా నుంచి చమురు కొనుగోలును ఉద్దేశించి అన్నారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేయాల్సిన అవసరం భారత్‌కు లేదని ఆయన అభిప్రాయపడ్డారు. అయితే తక్కువ ధరకు లభించడం వల్ల ఆ కొనుగోళ్లను కొనసాగిస్తోందని అన్నారు. కానీ చమురు విక్రయాలతో వచ్చిన ఆదాయాన్ని రష్యా యుద్ధానికి వినియోగిస్తోందని ఆయన పేర్కొన్నారు. కాబట్టి అలాంటి దేశంతో వాణిజ్యాన్ని భారత్ ముగించుకుంటే బాగుంటుందని హితవు పలికారు. న్యూఢిల్లీపై పెనాల్టీలు విధించాలని అమెరికా కోరుకోవడం లేదని క్రిస్ రైట్ స్పష్టం చేశారు. కేవలం యుద్ధాన్ని ముగించాలని మాత్రమే చూస్తున్నామని వెల్లడించారు. భారత్ తమ ఇంధన దిగుమతుల గురించి ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించుకుటుందని ఆశిస్తున్నామని పేర్కొన్నారు. న్యూఢిల్లీతో ద్వైపాక్షిక బంధాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

ఆ సైకోని కలిసేందుకు వెళ్లలేదు" - అసెంబ్లీలో బాలకృష్ణ ఫైర్

జగన్ హయాంలో సినీ ప్రముఖులకు అవమానం జరిగిందన్న నందమూరి బాలకృష్ణ – తప్పుగా మాట్లాడి ఉంటే క్షమించాలని కోరిన బాలయ్య ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో హిందూపురం ఎమ్మెల్యే, సినీ నటుడు నందమూరి బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. మాజీ సీఎం జగన్ పాలనలో సినీ ప్రముఖులకు జరిగిన అవమానంపై బాలకృష్ణ స్పష్టమైన స్పందన ఇచ్చారు. జగన్ హయాంలో సినీ ప్రముఖుల అవమానం: అసెంబ్లీలో చర్చ సందర్భంగా ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ, "జగన్ హయాంలో సినీ ప్రముఖులకు అవమానం జరిగింది. ఆ రోజు సినీ ప్రముఖులను జగన్ కలవడానికి ఇష్టపడలేదు. చివరికి చిరంజీవి గట్టిగా అడిగాకే ఆయన కలిశారు" అని వ్యాఖ్యానించారు. అభ్యంతరం వ్యక్తం చేసిన నందమూరి బాలకృష్ణ: ఈ వ్యాఖ్యలకు బాలకృష్ణ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ "ఆ రోజు గట్టిగా అడిగిన వారెవ్వరూ లేరు. నిజానికి ఆ సైకో గాడిని కలవడానికి నాకు కూడా ఆహ్వానం వచ్చింది. కానీ నేను వెళ్లలేదు. చిరంజీవికి అవమానం జరిగిందనేది మాత్రం వాస్తవమే" అని అన్నారు. తన అనుభవం పంచుకున్న బాలకృష్ణ: నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ "ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో ఫిలిం డెవలప్?మెంట్? కార్పొరేషన్‌లో నా పేరు తొమ్మిదో స్థానంలో ముద్రించారు. అది చూసిన వెంటనే నేను అభ్యంతరం వ్యక్తం చేశాను. ఎవరు ఈ విధంగా రాశారో కూడా ప్రశ్నించాను. ఏ తప్పు జరుగుతున్నా, అసెంబ్లీకి స్పష్టత ఇవ్వాలనే నేను స్పందించాను" అని తెలిపారు. అసెంబ్లీలో తన వ్యాఖ్యలను అపార్థం చేసుకోకూడదనే ఉద్దేశంతో "ఏదైనా తప్పుగా మాట్లాడి ఉంటే క్షమించండి. నా ఉద్దేశం స్పష్టత ఇవ్వడం మాత్రమే" అని బాలకృష్ణ సభను కోరారు. అసెంబ్లీలో చర్చ హాట్ టాపిక్: ఈ వ్యాఖ్యలతో అసెంబ్లీలో వాతావరణం కాసేపు వేడెక్కింది. సినీ రంగానికి చెందిన ప్రముఖుల గౌరవం దెబ్బతిన్న విషయం గురించి బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలు ఆయన ముక్కుసూటి తనాన్ని, నిజాయితీగా వ్యవహరించే స్వభావాన్ని మరోసారి చూపించాయి. మరోవైపు, సినీ రంగానికి చెందిన సమస్యలను ఎప్పుడూ ముందుకు తెస్తానని ఆయన చెప్పకనే చెప్పారు. మొత్తం మీద, జగన్ పాలనలో సినీ ప్రముఖులకు జరిగిన అవమానం అసెంబ్లీలో మళ్లీ చర్చనీయాంశమైంది.

తిరుమలలో ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ప్రారంభం

మొదటి పేజి తరువాయి

మరింత సులభతరం చేయనున్నాయి. తొలుత తిరుమలలో శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తుల కోసం కొత్తగా నిర్మించిన వేంకటాద్రి నిలయం పీఏసీ-5 వసతి సముదాయం ప్రారంభమైంది. ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ అత్యాధునిక వసతి సముదాయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు లోకేశ్, ఆనం రామనారాయణరెడ్డి, అనగాని సత్యప్రసాద్, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్ పాల్గొన్నారు. 4 వేలమందికి ఉచిత వసతి సౌకర్యం: రూ.102 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ ఐదంతస్తుల సముదాయంలో ఒకేసారి 4 వేలమంది భక్తులకు ఉచిత వసతి లభించనుంది. భక్తులు ముందస్తు బుకింగ్ లేకపోయినా వసతి పొందే అవకాశం ఉంది. 16 డార్మిటరీలు, 2,400 లాకర్లు, 24 గంటల వేడి నీటి సదుపాయం అందుబాటులో ఉంచారు. భక్తులకు మెరుగైన వసతి కల్పించడమే ఈ ప్రాజెక్ట్ ముఖ్య ఉద్దేశ్యం. ప్రత్యేక సదుపాయాలు: పీఏసీ-5 ప్రాంగణంలో ఒకేసారి 80 మంది భక్తులు తలనీలాలు సమర్పించుకునేలా కల్యాణకట్ట నిర్మించారు. అంతేకాకుండా, ఒకేసారి 1,400 మంది భోజనం చేయగల రెండు

డైనింగ్ హాళ్లు ఏర్పాటు చేశారు. ఉపరాష్ట్రపతితో కలిసి సీఎం చంద్రబాబు వసతి గృహం బుకింగ్ కౌంటర్‌ను పరిశీలించి, తొలి బుకింగ్ టోకెన్‌ను భక్తులకు అందజేశారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ప్రారంభం: అనంతరం తిరుమల పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు వైకుంఠం క్యూకాంప్లెక్స్-1లో ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ను కూడా ప్రారంభించారు. ఈ సెంటర్ ఏఐ, క్వాంటమ్ రెడీ అనలిటిక్స్, మెషిన్ లెర్నింగ్ టెక్నాలజీలతో పనిచేయనుంది. 6 వేల సీసీ కెమెరాల సహాయంతో 3డీ మ్యాపింగ్, రెడ్ స్పాట్ల గుర్తింపు, రద్దీ నిర్వహణ వంటి కీలక కార్యకలాపాలు ఈ సెంటర్ ద్వారా జరుగుతాయి. అలిపిరి నుంచి తిరుమల వరకు భక్తుల తరద్దీ, క్యూలైన్ల నియంత్రణకు ఇది సహకారం అందిస్తుంది. సీఎం సూచనలు: సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, "భక్తులు శ్రీవారి దర్శనం కోసం వేచి ఉన్న సమయంలో, క్యూలైన్లలో వీడియోల ద్వారా శ్రీవారి వైభవం చూపించాలి. అదేవిధంగా, టీటీడీ ఆధ్వర్యంలోని అన్ని ఆలయాలను తో అనుసంధానం చేయాలి" అని అధికారులకు సూచించారు. తిరుమలలో ప్రారంభమైన పీఏసీ-5 వసతి సముదాయం భక్తులకు ఒక గొప్ప వరం కానుంది. మరోవైపు, ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ఆధునిక టెక్నాలజీల సాయంతో భక్తుల రద్దీ నియంత్రణలో విప్లవాత్మక మార్పులు తీసుకురానుంది. వసతి, భోజనం, తలనీలాలు, రద్దీ నిర్వహణ వంటి అన్ని సదుపాయాలు కలిపి భక్తుల దర్శనం మరింత సులభతరం కానుంది.

వెనుకబడిన వర్గాల కోసం 'మోస్ట్ బ్యాక్‌వర్డ్ జస్టిస్ మేనిఫెస్టో'

మొదటి పేజి తరువాయి

ప్రైవేటు విద్యాసంస్థల్లో రిజర్వేషన్లు : రాహుల్ గాంధీ

ఇకపై ప్రైవేటు కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో కూడా రిజర్వేషన్లు అమలు చేస్తామని రాహుల్ గాంధీ తెలిపారు. ప్రైవేటు పాఠశాలల్లో రిజర్వ్ చేసిన సీట్లలో సగం ఎస్?సీ/ఎస్?టీ/ఓబీసీ/ఈబీసీ పిల్లలకు కేటాయిస్తాం. నియామకాలలో జరిగే అన్యాయ పద్ధతులను రద్దు చేస్తాం ఇది కేవలం విద్య గురించే కాదు. వెనుకబడిన వర్గాల సమానత్వం, గౌరవం కోసం పోరాటం. ఇదే నిజమైన సామాజిక న్యాయం, సమాన అభివృద్ధి హామీ' అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

తన ప్రసంగంలో రాహుల్ గాంధీ, అతి వెనుకబడిన వర్గాల సంక్షేమం కోసం 10 తీర్మానాలు చదివి వినిపించారు. తమ కూటమి అధికారంలోకి వస్తే తప్పకుండా ఈ హామీలను నేరవేరుస్తామని చెప్పారు. నీతీశ్ కుమార్ ప్రభుత్వం కొన్ని సంవత్సరాల క్రితం నిర్వహించిన కులగణన ప్రకారం, బిహార్? జనాభాలో 36శాతం మంది ఈబీసీలు ఉన్నారని అన్నారు. స్థానిక సంస్థలు, పంచాయతీల్లో ఈబీసీల రిజర్వేషన్లు 20శాతం నుంచి 30 శాతానికి పెంపు.లకు ప్రభుత్వ కాంట్రాక్టుల్లో (?25 కోట్లు వరకు) 50 శాతం వాటా. ప్రైవేటు విద్యాసంస్థల్లో ప్రవేశాలకు హక్కు భూమిలేని కుటుంబాలకు పట్టణాల్లో 3 డెసిమల్, గ్రామీణ ప్రాంతాల్లో 5 డెసిమల్ భూమి కేటాయింపు' అని రాహుల్ గాంధీ తెలిపారు. బిహార్‌లో తమ కూటమి అధికారంలోకి



వస్తే వారి సమాజంపై జరిగే దాడులకు వ్యతిరేకంగా కొత్త చట్టం తెస్తామని చెప్పారు. స్థానిక సంస్థల్లో అధిక రిజర్వేషన్లు, విద్య, గృహనిర్మాణం, ప్రభుత్వ కాంట్రాక్టులలో ప్రత్యేక ప్రయోజనాలు వంటి చర్యలను హామీ ఇచ్చిందని అన్నారు. ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేశారు. ఇటీవల ఓట్ల చోరీ అంశంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ భారత ఎన్నికల సంఘంపై దాడిని మరింత పెంచారు. ఈసీని ఎన్నికల కాపలాదారునిగా అభివర్ణించారు. తెల్లవారు జామున నిద్రలేచి ఓట్లచోరీకి పాల్పడు తున్నారని, దొంగలను రక్షిస్తుందని ఆరోపించారు. ఓట్లను చోరీకి పాల్పడుతున్న వారు తెల్లవారుజామున 4గంటలకు నిద్రలేచి, 36సెకండ్లలో ఇద్దరు ఓటర్లను తొలగించిన తర్వాత మళ్లీ నిద్రకు ఉపక్రమిస్తున్నారని రాహుల్ ఎద్దేవా చేశారు. వారిని ఓ క్రమపద్ధతిలో సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ కాపాడుతున్నారని ఆయన ఆరోపించారు. ఎన్నికలసంఘం ఓట్లచోరీకి పాల్పడినవారిని కాపాడటం ఆపాలని, ఓట్లచోరీపై దర్యాప్తు చేస్తున్న కర్ణాటక సీఐడీ కోరిన సమాచారాన్ని వారంలోపు అందించాలని శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో రాహుల్‌గాంధీ డిమాండ్ చేశారు

97 తేజస్ యుద్ధ విమానాల కొనుగోలుకు డీల్ 62 వేల 370 కోట్లతో ఒప్పందం

మొదటి పేజి తరువాయి

సహా 64శాతం దేశీయంగా తయారైనవే ఉంటాయని రక్షణ శాఖ తెలిపింది. భారత్‌లో తయారైన 67వస్తువులను తేజస్‌లో ఉపయోగిస్తున్నట్లు వివరించింది. 2027-28 నుంచి నూతన యుద్ధ విమానాలను క్రమంగా వైమానిక దళానికి అందించనుంది. వాయుసేన వీడ్కోలు పలికిన మిగ్-21 యుద్ధ విమానాల స్థానాన్ని ఇవి భర్తీ చేయనున్నాయి. వైమానిక దళానికి 42 స్క్వాడ్రన్లను అధికారికంగా కేటాయించగా యుద్ధ విమానాల కొరతతో 31 స్క్వాడ్రన్లు మాత్రమే పనిచేస్తున్నాయి. అతి ప్రమాదకర గగనతల వాతావరణంలోనూ పోరాడే సామర్థ్యం తేజస్ పోరాట విమానాలకు ఉంది. అయితే, భారత్ దేశీయంగా అభివృద్ధి చేసిన ఫైటర్ జెట్ తేజస్ మార్క్-2కు అమెరికా తయారీ జీఈ ఎఫ్-414 414) ఇంజిన్లను అమర్చకపోవచ్చన్న ప్రచారం నడుస్తోంది. అగ్రరాజ్యం నుంచి సరఫరాలు మందగించిన నేపథ్యంలో ఫ్రాన్స్‌కు చెందిన శాఫ్రాన్ ఎస్ఏతో కలిసి భారత్‌లో ఇంజిన్‌ను అభివృద్ధి చేయడంపై చర్చలు జోరందుకొన్నట్లు బ్లూమ్‌బెర్గ్ కథనం వెల్లడించింది. అయితే భారత్ ఆ కంపెనీ నుంచి ఇంజిన్లను నేరుగా కొనుగోలు చేస్తుందా? లేదా సంయుక్తంగా అభివృద్ధి చేస్తుందా అనే దానిపై స్పష్టత రాలేదని భారత్‌కు చెందిన అధికారులు వెల్లడించినట్లు సదరు పత్రిక పేర్కొంది.

మిగ్-21 యుద్ధ విమానాలకు వీడ్కోలు

మరోవైపు మిగ్-21 ఫైటర్ జెట్‌లకు తుది వీడ్కోలు పలికేందుకు వాయుసేన ఏర్పాట్లు చేస్తోంది. 6 దశాబ్దాల పాటు భారత వాయుసేనకు వెన్నెముకగా నిలిచిన మిగ్-21 ఫైటర్ జెట్‌ల సేవలు శుక్రవారంతో నిలిచిపోయిన్నాయి. "పాంథర్స్" అనే పేరుతో పిలిచే 23వ నంబర్ స్క్వాడ్రన్‌కు చెందిన మిగ్-21 జెట్‌లలో చివరిదానికి చండీగఢ్ ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో వీడ్కోలు పలకనున్నారు. శుక్రవారం ఎయిర్ చీఫ్ మార్షల్ %ూూ% సింగ్ 'బాదల్ 3' అనే కాల్ సైన్‌తో స్క్వాడ్రన్ చివరి యాత్రను చేయనున్నారు. ఈ కార్యక్రమంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్, ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది, నేవీ చీఫ్ అడ్మిరల్ దినేష్

%ఖ%.త్రిపాఠి పాల్గొననున్నారు. మిగ్-21 యుద్ధ విమానాలు రష్యాకు చెందినవి. ఆరు దశాబ్దాల క్రితం భారత వాయుసేనలోకి చేరి కీలక సేవలు అందించాయి. అయితే హైస్పీడ్ ల్యాండింగ్ వల్ల మిగ్-21 ఫైటర్ జెట్‌లు నడపడం పైలట్లకు సవాలుతో కూడుకున్నవనే భావనలున్నాయి. షార్ట్ రన్‌వేలపై దిగడం కష్టతరం కావడంతో పలుమార్లు ప్రమాదానికి గురయ్యాయి.

సీఎంను 'కుప్పం ఎమ్మెల్యే' అన్న వైసీపీ ఎమ్మెల్సీ... మండలిలో రగడ

మొదటి పేజి తరువాయి



అమరావతి : ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో గురువారం నాడు తీవ్ర రగడ చెలరేగింది. ముఖ్యమంత్రి చంద్రబాబును వైసీపీకి చెందిన ఎమ్మెల్సీ ఒకరు 'కుప్పం ఎమ్మెల్యే' అని సంబోధించడం సభలో దుమారానికి దారితీసింది. అధికార టీడీపీ సభ్యులు దీనిపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేయడంతో సభలో వాడివేడి వాతావరణం నెలకొంది. 'సూపర్-6' పథకాలపై జరిగిన లఘు చర్చ సందర్భంగా వైసీపీ ఎమ్మెల్సీ రమేశ్ యాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రిని 'కుప్పం ఎమ్మెల్యే' అని ప్రస్తావించారు. దీంతో మంత్రులు, టీడీపీ ఎమ్మెల్సీలు ఒక్కసారిగా తమ స్థానాల నుంచి లేచి నిరసన తెలిపారు. సభా నాయకుడైన ముఖ్యమంత్రిని అగౌరవపరిచేలా మాట్లాడారని, రమేశ్ యాదవ్ వెంటనే క్షమాపణ చెప్పాలని మంత్రి కొల్లు రవీంద్ర డిమాండ్ చేశారు. "ముఖ్యమంత్రి సభా నాయకుడు అనే విషయాన్ని వైసీపీ సభ్యుడు ఎలా మర్చిపోతారు?" అని ఆయన ప్రశ్నించారు. సభ్యుల నిరసనతో జోక్యం చేసుకున్న మండలి ఛైర్మన్ కొయ్యే మోషేను రాజు... రమేశ్ యాదవ్ చేసిన వ్యాఖ్యలు అభ్యంతరకరంగా ఉన్నాయని నిర్ధారించారు. వాటిని సభా రికార్డుల నుంచి తొలగిస్తున్నట్లు ప్రకటించారు. సభ్యులందరూ నిబంధనలకు కట్టుబడి, సభా సంప్రదాయాలను గౌరవిస్తూ హుందాగా ప్రవర్తించాలని ఆయన సూచించారు. అయితే, ఈ వ్యాఖ్యల వెనుక రాజకీయ కారణాలు ఉన్నట్లు స్పష్టమవుతోంది. టీడీపీ నేతలు ప్రతిపక్ష నేత జగన్ ను పదేపదే 'పులివెందుల ఎమ్మెల్యే' అని సంబోధించడంతో, దానికి ప్రతిగానే తాము కూడా ముఖ్యమంత్రిని, మంత్రులను వారి వారి నియోజకవర్గాల పేర్లతో పిలవాలని నిర్ణయించుకున్నట్లు వైసీపీ ఎమ్మెల్సీలు చెబుతున్నారు. ఇకపై చంద్రబాబును 'కుప్పం ఎమ్మెల్యే' అని, లోకేశ్‌ను 'మంగళగిరి ఎమ్మెల్యే' అని, పవన్ కల్యాణ్‌ను 'పిఠాపురం ఎమ్మెల్యే' అని పిలుస్తామని వారు అసెంబ్లీ లాబీ చిట్ చాట్ లో సంభాషణలో చెప్పినట్టు తెలుస్తోంది. అంతకుముందు చర్చలో, ఇచ్చిన హామీలను అమలు చేయకుండానే 'సూపర్-6' సూపర్ హిట్ అంటూ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని రమేశ్ యాదవ్ ఆరోపించారు. దీనికి టీడీపీ సభ్యులు బదులిస్తూ, తమ ప్రభుత్వం హామీలను అమలు చేస్తుండటం వైసీపీ జీర్ణించుకోలేకపోతోందని విమర్శించారు. ఈ గందరగోళం నడుమ 'సూపర్-6' పై చర్చను ఛైర్మన్ శుక్రవారానికి వాయిదా వేశారు.

జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు ఘన సన్మానం

జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు 2025కు పెద్దపల్లి జిల్లా నుంచి ఎంపికైన గడ్డం జగదీశ్వర్ ను శారదా ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో టీచర్స్ ఎంఎల్‌సీ మలక కొమురయ్య ఘనంగా సన్మానించారు. గురువారం హైదరాబాద్ లోని లక్డీకాపూల్ ప్రాంతంలో ఉన్న బిర్లా ప్లానిటోరియంలోని భాస్కరా ఆడిటోరియంలో ఈ సన్మాన కార్యక్రమం జరిగింది. ఉపాధ్యాయుడిగా జగదీశ్వర్ అందించిన సేవలను కొమురయ్య కొనియాడారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైన సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. కరీంనగర్ జిల్లా మానకొండూరు మండలం కొండపలకల గ్రామానికి చెందిన జగదీశ్వర్.. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో.. జిల్లా ఇంగ్లీష్ రిసోర్స్ పర్సన్ గా రాణించారు. ప్రస్తుతం పెద్దపల్లి జిల్లాలో ఇంగ్లీష్ సబ్జెక్టుకు జిల్లా రిసోర్స్ పర్సన్ గా ఉన్నారు. రామగుండం మండలంలోని

దుర్గయ్యపల్లిలో ఉన్న ప్రాథమికోన్నత పాఠశాలలో ఆయన ఇంగ్లీష్ టీచర్ గా పనిచేస్తున్నారు. ప్రతిష్టాత్మకమైన జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు 2025 అందుకున్న గడ్డం జగదీశ్వర్ కు జిల్లా స్థాయి అధికారులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, సహచర ఉపాధ్యాయులు, స్నేహితులు అభినందనలు తెలిపారు. కవిత ఎపిసోడ్?లో కీలక పరిణామం.. హర్యానా ప్రాంతీయ పార్టీ వేదికపై కవిత ప్రత్యక్షం జగదీశ్వర్ గురించి టీచర్స్ ఎంఎల్‌సీ మలక కొమురయ్య మాట్లాడుతూ.. ఆయన ఇంగ్లీష్ సబ్జెక్టును.. విద్యార్థులకు అర్థమయ్యేలా బోధిస్తారని తెలిపారు. ఆయన బోధనలు ఇన్నోవేటివ్ గా ఉంటాయని, టెక్నాలజీ బోధనా వ్యూహాలను పాటిస్తూ.. సబ్జెక్టులో విద్యార్థులకు మంచి మార్గదర్శకత్వం వహిస్తారని కొనియాడారు. ఉపాధ్య

మన ఊరును బాగుచేసుకుందాం

జిల్లా కలెక్టర్ - రాంసుందర్ రెడ్డి పిలుపు

స్వచ్ఛత హై సేవ కార్యక్రమం ప్రారంభం

పజాస్వామ్యం న్యూస్ – విజయనగరం: రోజుకో గంట కేటాయించడం ద్వారా మన ఊరును బాగుచేసు కుందామని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి పిలుపునిచ్చారు. స్వచ్ఛత హై సేవ కార్యక్రమాన్ని కలెక్టరేట్లో గురువారం ఉదయం కలెక్టర్ ప్రారంభించారు. ముందుగా మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. స్వచ్ఛాంధ్ర, స్వచ్ఛ విజయనగరం సాధించేందుకు కృషి చేద్దామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం 12 మంది మున్సిపల్ పారిశుధ్య కార్మికులను సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, స్వచ్ఛత హై సేవ కార్యక్రమంలో భాగంగా ఏక్ దిన్, ఏక్ గంటా, ఏక్ సాథీ నినాదంతో ముందడుగు వేయాలని కోరారు. కనీసం రోజుకో గంటపాటైనా సమాజానికి సేవ చేయడం ప్రతీఒక్కరికీ స్ఫూర్తి కావాలని సూచించారు. మన ఇంటితోపాటు పరిసరాల పరిశుభ్రత కూడా ఎంతో ముఖ్యమన్నారు. దీనివల్ల పరిసరాలు శుభ్రంగా ఉండటంతోపాటు, పర్యావరణ పరిరక్షణ, వివిధ రకాల వ్యాధుల నివారణకు దోహదపడుతుందని సూచించారు. అందువల్ల ప్రతీఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములుకావాలని కోరారు. మన ఊరు బాగుండాలంటే అందుకు మనమే ముందుడగు వేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. మున్సిపల్ కమిషనర్ పి.నల్లనయ్య మాట్లాడుతూ, పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతీరోజు ఇంటింటికీ వెళ్లి చెత్తను సేకరించడం జరుగుతోందని చెప్పారు. అయినప్పటికీ కొంతమంది చెత్తను పారిశుధ్య కార్మికులకు ఇవ్వకుండా, కాలవల్లోను, రోడ్ల ప్రక్కనా వేసేస్తున్నారని చెప్పారు. ఈ అలవాటును మానుకోవాలని, కార్మికులు ఇంటివద్దకు వచ్చినప్పుడే చెత్తను అందజేయాలని సూచించారు. మన విజయనగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో ప్రతీఒక్కరూ తమవంతు సహకారాన్ని అందజేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జెసి సేధుమాధవన్, డిఆర్ఓ ఎస్.శ్రీనివాసమూర్తి, సిపిఓ పి.బాలాజీ, ఇతర అధికారులు, పలువురు నాయకులు, వివిధ శాఖల సిబ్బంది, మున్సిపల్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కలెక్టరేట్‌ను 9 విభాగాలుగా విభజించి, వివిధ ప్రభుత్వ శాఖలకు అప్పగించడం ద్వారా పారిశుధ్య కార్యక్రమాన్ని నిర్వహించి శుభ్రం చేశారు.

ఆర్.ఆర్.ఆర్ క్రింద 102 చెరువుల 56 కోట్ల తో అభివృద్ధి.

రిపేర్, రెనోవేషణ్, రెస్టారేషణ్ నిబంధనల ప్రకారంగా ప్రతిపాదనలు పంపాలి.

జిల్లా కలెక్టర్ - ఎస్.రాంసుందర రెడ్డి

ప్రజాస్వామ్యం న్యూస్ – విజయనగరం:జలవనరుల శాఖ ద్వారా రిపేర్,రెనోవేషణ్, రెస్టారేషణ్ ఆర్ ఆర్ ఆర్ క్రింద 56 కోట్లరూపాయల అంచనా తో 102 పనులకు జిల్లా జిల్లా ఆమోదం తెలిపినట్లు జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర రెడ్డి తెలిపారు.నీటివనరుల పునరుద్ధరణ , పరిరక్షణ, , ఆక్రమణల నుండి రక్షించడం ,తాగు నీటి లభ్యత ను పెంచడం , భూగర్భ జలాల రీచార్జ్ కుఉద్దేశించిన ఈ పథకం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులుకేటాయించనున్నాయని కలెక్టర్ తెలిపారు. గురు వారం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యం లో జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో ఇంప్లిమెంటేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు నిధులు కేటాయిస్తాయని అన్నారు.ఆర్.ఆర్.ఆర్ నిబంధనలను అనుసరించి జిల్లాలో నున్న 7900చెరువులు ఉండగా వాటిలో కేవలం 102 చెరువులకే ప్రతిపాదనలు పంపడంపై అసంతృప్తి వ్యక్తం చేసారు. మండల వారీగా నున్న చెరువులను పరిశీలించి ఈ నిబంధనల క్రిందకు వచ్చే వాటిని గుర్తించి మరిన్నిఎక్కువ చెరువుల అభివృద్ధికి కృషి చేయాలనీ జలవనరుల శాఖఅధికారులకు ఆదేశించారు. ఆర్ ఆర్ ఆర్ నిబంధనల లోనికి రానిచెరువులు ఏ కారణంగా ఈ పరిధిలోకి రాలేదో కారణాలను కూడా వివరించాలని తెలిపారు. ఇక పై ప్రతి గురువారం ఆర్ఆర్ ఆర్కార్యక్రమం పై సమీక్షించడం జరుగుతుందని తెలిపారు. వచ్చే వారానికల్లా మరో 500 చెరువులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలనీఅన్నారు.ఈ సమావేశం లో జలవనరుల శాఖ ఈ.ఈ రమణ, పెద్దగెడ్డ ఈ.ఈ ప్రదీప్ , డి.ఈ లు పాల్గొన్నారు.

సి.టి.యు పనులను వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ - రాంసుందర్ రెడ్డి

ప్రజాస్వామ్యం న్యూస్ – విజయనగరం:కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మెంటాడ, దత్తిరాజేరు మండలాల్లో నిర్మితమవుతున్న గిరిజన యూనివర్సిటీ పనులపై తమ ఛాంబర్లో గురువారం సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఆయా పనుల స్థితిగతులను ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సుమారు 1.3 కిలోమీటర్ల మేర ప్రతిపాదించిన యూనివర్సిటీ అప్రోచ్ రోడ్డు నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ఉన్న విద్యుత్ హైటెన్షన్ వైర్లు, గేటు ఎదురుగా ఉన్న విద్యుత్ స్తంభాలను వెలుపలికి జరిపేందుకు చర్యలు ప్రారంభించాలని, ఈ మేరకు విద్యుత్‌శాఖ ఉన్నతాధికారులకు లేఖ రాయాలని సూచించారు. త్రాగునీటిని సరఫరా చేసే నిర్మాణాలన్నీ పూర్తి అయ్యాయని, పంప్‌హౌస్‌లకు విద్యుత్ సరఫరా ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఇతర నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఎపిఈపిడిసిఎల్ ఎస్.ఈ లక్ష్మణరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్.ఈ కవిత, ఆర్ అండ్‌బి ఎస్.ఈ కాంతిమతి, బొబ్బిలి ఆర్.డి.ఓ రామ్మోహన్, ట్రాన్స్‌కో ఇ.ఇ శ్రీచరణ్, డి సెక్షన్ సూపరింటిండెంట్ టి.గోవింద, ఆయా మండలాల తాహసీల్దార్లు, యూనివర్సిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

మండల కేంద్రాల్లో గ్రంథాలయాలు అభివృద్ధి చేయాలి

విశాలాంధ్ర విజ్ఞాన సమితి రాష్ట్ర సభ్యులు,సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.కామేశ్వరరావు.

(ప్రజాస్వామ్యం న్యూస్) విజయనగరం మండల కేంద్రాల్లో గ్రంథాలయాల అభివృద్ధి చేయాలని విశాలాంధ్ర విజ్ఞాన సమితి రాష్ట్ర సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి కామేశ్వరరావు అన్నారు. గురువారం స్థానిక గురజాడ గ్రంథాలయం ఆవరణలో విశాలాంధ్ర బుక్ హౌస్ జిల్లా మేనేజర్ సయ్యద్ ఇబ్రహీం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విశాలాంధ్ర బుక్ హౌస్ ఎగ్జిబిషన్ ను గౌరవ అతిథిగా హాజరైన విశాలాంధ్ర విజ్ఞాన సమితి రాష్ట్ర సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి కామేశ్వరరావు ప్రారంభించగా అతిథులుగా విచ్చేసిన గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రొంగలి పోతన్న, గురజాడ గ్రంథాలయం కార్యదర్శి బి.లక్ష్మి లు మొదటిగా పుస్తకాలు ఖరీదు చేశారు ఈ సందర్భంగా పి .కామేశ్వరరావు మాట్లాడుతూ విశాలాంధ్ర పుస్తక ప్రదర్శనను ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంలో అన్ని మండల కేంద్రాల్లో గ్రంథాలయాలు ఏర్పాటు చేయాలని, ప్రస్తుతం ఉన్న గ్రంథాలయాలు అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నేటి విద్యార్థులు, యువత పుస్తకాలకి దూరమై సోషల్ మీడియాకి దగ్గరైపోయారని అన్నారు. సోషల్ మీడియాలో విజ్ఞానం కంటే యువతని అజ్ఞానం వైపు, అశ్లీలం వైపు నడిపిస్తుందని తెలిపారు. అందుకే విద్యార్థులు యువతరం పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలని తెలిపారు. తల్లిదండ్రులు కూడా మీ పిల్లలకి సెల్ ఫోన్లు కాకుండా పుస్తకాలు ఇచ్చి చదవడం అలవాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. విశాలాంధ్ర బుక్ హౌస్ ఎందరో చరిత్రకారులు పరిశోధనలను, సామాజిక సంస్కరణకై పోరాడిన సంస్కర్తలను, చైతన్య దీప్తమైన రచనలను, బాషా, సాహిత్య, సామాజిక రంగాల్లో విప్లవాత్మక మార్పులకై ఎలుగెత్తి చాటిన వీర యోధుల ప్రయోగాలను, ప్రయాణాలను, జానపద కళలను వెలికి తీసి ప్రజారంజకం గావించిన ప్రజా కళాకారులను 1953లో ఉద్భవించిన విశాలాంధ్ర భుజానికి ఎత్తుకొని మోసిందన్నారు. వేలాది గ్రంథాలను వెలువరించి ఆంధ్ర ప్రజానీకానికి అపూర్వ సేవలందించిందని కొనియాడారు. రెండు నెల రోజుల పాటు కొనసాగబోయే విశాలాంధ్ర బుక్ హౌస్ ఎగ్జిబిషన్ మన గురజాడ గ్రంథాలయంలో కొనసాగుతుందని ఇందులో అన్ని రకాల పుస్తకాలు లభ్యమవుతాయిన్నారు. కాబట్టి అందరూ తప్పనిసరిగా సందర్శించి పుస్తకాలు కొనుక్కోవాలి అని ప్రజలకి సూచించారు. ఈ కార్యక్రమానికి జిల్లా సహాయ కార్యదర్శి బుగత అశోక్, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు ఎస్ రంగరాజు, విశాలాంధ్ర దినపత్రిక విజయ నగరం టౌన్ ఇంచార్జ్ మరుపల్లి ప్రతాప్ కుమార్, విశాలాంధ్ర విలేకరులు పట్నాల వెంకటేష్, పి వి సూర్యం, గిరిధర్ సింగ్, విశాలాంధ్ర బుక్ హౌస్ ఉద్యోగి వేణు తదితరులు పాల్గొన్నారు.

జిన్నాంలో పోషకాహార మాసోత్సవాలు

పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

సాధ్యం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి - ఎం.రాజేశ్వరి

ప్రజాస్వామ్యం న్యూస్ – గజపతినగరం :మండలంలోని జిన్నాం గ్రామంలో ఐ.సి.డి.ఎస్ ఆధ్వర్యంలో గురువారం సచివాలయ ప్రాంగణంలో పోషణ మాసోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారి ఎం.రాజేశ్వరి ఆధ్వర్యంలో ఆకుకూరలు కూరగాయలు పప్పులతో స్టాల్ పెట్టి పోషకాహారం యొక్క ఆవశ్యకతను వివరించారు. పోషకాహారం తీసుకోవడం ద్వారా రోగనిరోధక శక్తి పెంపొందించుకోవచ్చునని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు ఇజ్జిరోతు కళావతి,అరుణ,పర్యవేక్షకురాలు జానకి,అంగన్వాడి సిబ్బంది లక్ష్మి, తిరుపతమ్మ, రమణమ్మ, నరసమ్మ ,రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ పథకాలు ప్రతి ఇంటికి చేరువ చేయాలి

ఆంధ్రప్రదేశ్ పోస్టల్ సర్కిల్ అసిస్టెంట్ డైరెక్టర్ శివనాగరాజు

ప్రజాస్వామ్యం న్యూస్– గజపతినగరం/ విజయనగరం : కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రతి పోస్టల్ పథకం ప్రతి ఇంటికి చేరువ చేయాలని ఆంధ్రప్రదేశ్ పోస్టల్ సర్కిల్ అసిస్టెంట్ డైరెక్టర్ (ఫైనాన్షియల్ సర్వీసెస్) శివనాగరాజు అన్నారు.విజయనగరం రైల్వే స్టేషన్ నుండి జిల్లా పరిషత్ కార్యాలయం వరకు గురువారం సిబ్బందితో కలిసి ఆయన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ పై ఇక నుంచి జీఎస్టీ లేకపోవడం వల్ల భీమాధారునికి ఎంతో లబ్ధి అన్నారు.24 నుంచి 26 వరకు జరుగుతున్న ప్రత్యేక మేళ లో విజయనగరం డివిజన్ నుంచి కోటి 20 లక్షల ప్రీమియం సేకరించడం శుభపరిణామం అని ఆయన అన్నారు.సిబ్బంది అందరికి ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు.అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి శివ నాగరాజు మొమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సూ పరింటెండెంట్ కె.శ్రీనివాసు,నాలుగు సబ్ డివిజన్ పోస్టల్ ఇన్స్పెక్టర్ లు,సిబ్బంది పాల్గొన్నారు.

మధుపాడ గ్రామంలో పోషకాహార మాసోత్సవాలు

ఐసిడిఎస్ సూపర్వైజర్ - శ్యామలత

ప్రజాస్వామ్యం న్యూస్ – గజపతినగరం:

మండలంలోని మధుపాడ గ్రామంలో పోషకాహార మాసోత్సవాలు సచివాలయ ప్రాంగణంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్యామలత ఆధ్వర్యంలో గురువారం జరిగాయి . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పప్పులు ,ఆకుకూరలు, కూరగాయలు పోషకాలు గల ఆహారమని ఆమె అన్నారు. సచివాలయ ప్రాంగణంలో ఆకుకూరలు ,కూరగాయలు పళ్ళు, గుడ్లతో స్టాల్ ను ఏర్పాటు చేసి పోషకాహారం యొక్క ప్రాముఖ్యతను ఆమె గ్రామస్తులకు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కె .పైడపు నాయుడు ,అంగన్వాడి వర్కర్ కే.సాయిలక్ష్మి పాల్గొన్నారు.

శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా

29వ వార్డులో పలు దుర్గామాత మండపాలను సందర్శించిన మన్యాల శ్రీనివాస్

ప్రజాస్వామ్యం న్యూస్విశాఖపట్నం: సెప్టెంబర్ 25దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గం 29వ వార్డులో పలు దుర్గామాత మండపాలను సందర్శించిన జనసేన సీనియర్ నాయకులు మన్యాల శ్రీనివాస్ రామజోగిపేట లో పిల్లల గోవింద్ మరియు శ్రీనివాస్ గార్ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాన్ని వారి ఆహ్వానం మేరకు శ్రీ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం వారు ఏర్పాటు చేసిన సాము గరిడి కార్యక్రమంలో పాల్గొన్నారు. సెంచురీ క్లబ్ వద్ద సెంచురీ బాయ్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గమ్మ మండపాన్ని సందర్శించి అమ్మవారికి ప్రత్యేకమైన పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మన్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ శరన్నవరాత్రి ఉత్సవాలు మన హిందూ సంప్రదాయంలో 9 రోజులపాటు జరిగే దైవభక్తి, ప్రత్యేక పూజలు, అలంకరణలతో కూడిన సంప్రదాయాన్ని ప్రతిపాదించే వేడుకలు అని ఆచారాలను పూజా విధానాలను గౌరవించి దీక్షలు తీసుకొని సాంస్కృతిక ఆధ్యాత్మిక భావనను అలవర్చుకుంటున్నారని అంతేకాకుండా 29 వ వార్డులో ఏర్పాటు చేసిన శ్రీ అమ్మవార్ల మండపాలను దర్శించి పూజా కార్యక్రమాలలో తనను కూడా భాగస్వామ్యం చేసినందుకు చాలా ఆనందంగా భావిస్తున్నానని అమ్మవారి కరుణాకటాక్ష వీక్షణాలు ప్రజలందరి పైన ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు మన 29 వ వార్డులో యువత మరియు మహిళలు ఎవరు ఏ కార్యక్రమం చేపట్టిన తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటుందని తెలియజేశారు.

ఈఎస్ఐ హాస్పిటల్ వద్ద ఉన్న బడ్డీ కొట్టులను తొలగించడం అన్యాయం



ప్రజాస్వామ్యం న్యూస్ తగరపువలస ఈఎస్ఐ హాస్పిటల్ గోడకు ఆనుకొని ఉన్న బడ్డీ కొట్టుల నీ అక్రమంగా తొలగించడం పై భీమిలి సీఐటీయూ జోన్ కమిటీ ఆధ్వర్యంలో భీమిలి జోనల్ కమిషనర్ కార్యాలయం వద్ద గురువారం ధర్నా, నిరసన చేసారు. ఈ సందర్భంగా సిఐటి యు భీమిలి జోన్ కార్యదర్శి ఎస్ అప్పలనాయుడు మాట్లాడుతూ ఈఎస్ఐ హాస్పిటల్ గోడకి ఆనుకొని 56 కుటుంబాలు చిన్న చిన్న బడ్డీ కొట్లు పెట్టుకొని జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు. అర్ధాంతరంగా వచ్చి దుర్మార్గంగా జీవీఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు పోలీసులు సహాయంతో తొలగించడం జరిగిందనీ చెప్పారు. గడువు కూడా ఇవ్వకుండా వేరే మార్గం చూపించకుండా నోటీసు ఇవ్వకుండా బలవంతంగా తొలగించడంతో ఆ కుటుంబాలన్ని దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారనీ చెప్పారు. వాళ్లందరికీ మున్సిపాలిటీ పన్ను, విద్యుత్తు కరెంట్ కనెక్షన్ కూడా ఉన్నాయనీ , ఆస్థలం జీవీఎంసీ ఆధీనంలోకి రాదని గతంలో ఆర్ ఎం బి నేషనల్ హైవే రోడ్డు అథారిటీ నిర్ధారించినారనీ అన్నారు. కేంద్ర ప్రభుత్వం 2014 వీధివిక్రయాలు చట్ట ప్రకారం రోడ్డు సైడ్ ని ఇరువైపులా ఏదైనా దుకాణం కొట్టు తొలగించాలంటే నెల రోజులు ముందుగా నోటీసు టౌన్ ప్లానింగ్ అధికారులు ఇవ్వాలనీ , రాష్ట్ర ప్రభుత్వం 137, 151 జీవో ప్రకారంగా స్ట్రీట్ వెండింగ్ దారులందరినీ అవసరం అనుకుంటే వేరే చోటు ప్లేసు అకామిడేషన్ మార్గం చూపించి ఖాళీ చేయాలని జీవోలు చెబుతున్నాయనీ తెలిపారు. ఇంత స్పష్టంగా చట్టాలు ఉంటే బలవంతంగా బడ్డీ కొట్టులు ఎలా తొలగిస్తారని జీవీఎంసీ అధికారులని టౌన్ ప్లానింగ్ అధికారులను నిలదీశారు. నష్టపోయిన బాధితులు అందరికీ వేరేచోట ప్లేస్మెంట్ కల్పించాలని, లేదా ఎక్కడైతే తొలగించారో అదే ప్లేస్ లో తిరిగి అనుమతులు ఇవ్వాలని, అలాగే తోపుడు బండ్లు వాళ్ళకి గంపల వాళ్ళకి వెండర్ జోన్ కార్డులు వెంటనే మంజూరు చేయాలనీ సీఐటీయూగా డిమాండ్ చేసారు ఈ కార్యక్రమనికి భీమిలి మూడో వార్డ్ టీడీపీ అధ్యక్షులు గంటా నూకరాజు మద్దతుతెలియజేసారు ఈ కార్యక్రమం లో సీఐటీయూ మండలఅధ్యక్షులు నేలతి రాము నర్సింగరావు ప్రసాద్ రమణ రామునాయుడు కనకరాజు ఇంటి రాంబాబు రూప దేవి తదితరులు పాల్గొన్నారు

పశువధ స్థావరం గుట్టు రట్టు: తునిలో 8 టన్నుల నూనె స్వాధీనం, ముగ్గురిపై కేసు..

(ప్రజాస్వామ్యం)తుని చట్టవిరుద్ధంగా పశువులను వధించి, వాటి కొవ్వు మరియు ఇతర భాగాలను ఉపయోగించి అక్రమంగా నూనె (తైలం) తయారుచేస్తున్న ఒక రహస్య స్థావరాన్ని తుని పోలీసులు ఈ రోజు (గురువారం, సెప్టెంబర్ 25, 2025) భగ్నం చేశారు. తుని పట్టణంలోని రామకృష్ణ కాలనీ శివార్లలో ఈ దారుణమైన కార్యకలాపాలు గుట్టుగా సాగుతున్నట్లు పోలీసులకు విశ్వసనీయ వర్గాల ద్వారా సమాచారం అందింది.సీఐ గీతా రామకృష్ణ నేతృత్వంలో పోలీసులు ఈ స్థావరంపై ఆకస్మిక దాడులు (సడెన్ రైడ్) నిర్వహించారు. స్థావరాన్ని తనిఖీ చేయగా, దాదాపు 8 టన్నుల అక్రమ ఆయిల్, పెద్ద మొత్తంలో గ్రేమనం (నూనె తయారీకి ఉపయోగించే కొవ్వు పదార్థం) తో పాటు వధించిన పశువులకు సంబంధించిన 40 చర్మాలు దొరికాయి. ఇవి చాలా కాలంగా ఇక్కడ పశువధ జరుగుతోందనడానికి నిదర్శనంగా ఉన్నాయి.మానవ వినియోగానికి పనికిరాని, ప్రమాదకరమైన ఈ నూనెను ఎక్కడికి తరలిస్తున్నారు, దీని వెనుక ఇంకా ఎవరెవరు ఉన్నారు అనే కోణంలో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఈ దాడుల్లో వధించడానికి సిద్ధంగా ఉంచిన మూడు ఆవులను పోలీసులు రక్షించారు. వాటిని వెంటనే స్థానిక గోశాలలకు తరలించి, రక్షణ కల్పించారు.ఈ అక్రమ కార్యకలాపాలకు పాల్పడినట్లు గుర్తించిన ముగ్గురిపై పోలీసులు చట్ట ప్రకారం కేసు నమోదు చేసి,

విచారణ జరుపుతున్నట్లు తెలియజేశారు. ఈ స్థావరం సీజ్‌తో తుని ప్రాంతంలో అక్రమ పశు వధకు అడ్డుకట్ట పడినట్లయింది.

అవంతి లో ఘనంగా ప్రపంచ ఫార్మాసిస్ట్ డే 2కె25 వేడుకలు

తగరపువలస,ప్రజాస్వామ్యం న్యూస్ అవంతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాష్యూటికల్ సైన్సెస్ కళాశాలలో ప్రపంచ ఫార్మసిస్ట్ డే వేడుకలను అవంతి విద్యాసంస్థల చైర్మన్, మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ముఖ్య అతిథిలతో జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రస్తుతం ఫార్మసీ రంగములో చోటు చేసుకున్న అనేక మార్పులు కారణం గా వ్యాధులు బారి నుంచి మనల్ని మనం రక్షించుకునేందుకు అనేక పరిశోధనలు జరిపి మందులను కనుక్కోవడం జరిగిందని, ఫార్మసీ రంగంలో అనేక ఉపాధి అవకాశాలు ఉన్నందున మీరందరూ బాగా కష్టపడి చదివి, భవిష్యత్తులో ప్రయోగాత్మక నైపుణ్యాలను కలిగి మంచి ఉద్యోగాలు సంపాదించి మీ తల్లిదండ్రులకి, మీరు చదువుకున్న సంస్థకి మంచి పేరు, ప్రఖ్యాతలు తీసుకురావాలని చెప్పారు. గౌరవ అతిథిగా డాక్టర్ భవ్య మంజీర పాత్రుని %-% సైంటిస్ట్ అండ్ డిప్యూటీ మేనేజర్, ఎన్ ఆర్ డి సి, విశాఖపట్నం మాట్లాడుతూ మీ ఆరోగ్యం మీ చేతుల్లో వుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ అనేది చాలా అన్వేషణ జరుపుతుంది, సమాజంలో ఎదుర్కొన్న వ్యాధుల సమస్యల్ని, వాటిని నివారణకు కావలసిన మందులను ఉత్పత్తి చేస్తుంది. ఫార్మసీ రంగములో నూతన ఉత్పత్తులకు మన దేశంలో పేటెంట్

హక్కులు కలిగి ఉన్నదని తెలియచేసారు. ఆర్. లలిత %-% డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్, విజయనగరం మాట్లాడుతూ మందుల్ని కొనేటప్పుడు డాక్టర్ యొక్క ప్రిస్క్రిప్షన్ తప్పనిసరిగా ఉండాలని, ఎక్స్పైరీ డేట్ ని చూసుకోని కొనాలన్నారు. డాక్టర్ అనురాధ దరిమిరెడ్డి %-% కార్డియాలజిస్ట్, అపోలో ఆసుపత్రులు, విశాఖపట్నం మాట్లాడుతూ గుండెకు సంబందించిన సమస్యలు వాటిని నివారించే మార్గాల గురించి విద్యార్థులకు తెలియ జేశారు. గుండె సమస్యలు వచ్చినప్పుడు మన అవయవాల్లో ఎటువంటి మార్పులు కలుగుతాయో వాటి గురించి వివరిం చారు. ఆరోగ్యం పైన శ్రద్ధ పెట్టాలని చెప్పారు. విద్యార్థులకు చదువు మీద దృష్టి పెట్టి చెడు వ్యసనాలకు బానిస కావద్దని చెప్పారు, అలాగే ప్రస్తుత సమాజములో యుక్త వయస్సు వారు ఎక్కువగా గుండె సంబందించిన వ్యాధులను ఎదుర్కొంటు

న్నారన్నారు. బ్రహ్మకుమారీస్ సిస్టర్ పార్వతి మాట్లాడుతూ మనస్సుకు ఏకాగ్రత, ఆత్మ స్థైర్యం కలిగిఉండాలని చెప్పారు. అంతకుముందు ప్రపంచ ఫార్మసిస్ట్ డే సందర్భముగా ఫార్మసీ విద్యార్థులు ర్యాలీని తగరపువలస గ్రామములో నిర్వ హించినారు. ఈ ర్యాలీ ద్వారా ప్రజలలో ఆరోగ్య పరిరక్షణ లో మరియు శ్రేయస్సులో ఫార్మాసిస్టుల కీలక పాత్రపై అవగాహన కల్పించినారు. ఈ కార్యక్రమములో డైరెక్టర్ డా. ఎ. చంద్రశేఖర్, ప్రి న్సిపాల్ డాక్టర్ కె. పూర్ణ నాగశ్రీ మరియు వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వి. ఉమా శంకర్ వివిధ విభా గాధిపతులు, అధ్యాపకులు, భోదన మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

28న జర్నలిస్టుల దసరా సంబరాలు

సింకా గ్రాండ్ లో నిర్వహణ

ఉదయం నుంచి సాయంత్రం వరకు విశేష కార్యక్రమాలు

ప్రజాస్వామ్యం న్యూస్విశాఖపట్నం : సెప్టెంబర్ 25ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ ,బ్రాడ్ కాస్ట్ ,స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ ల ఆధ్వర్యంలో ఈ నెల 28న జర్నలిస్టుల దసరా సంబరాలు నిర్వహించడానికి అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు ,విశాఖ అధ్యక్షులు పి నారాయణ లు తెలిపారు.. గురువారం ఇక్కడ అక్కయ్యపాలెం జంక్షన్ లోని ఒక ప్రైవేటు హోటల్ లో ఆయా యూనియన్ల కార్యవర్గ సభ్యుల సమావేశం నిర్వ హించారు.. ఈ సందర్భంగా గంట్ల శ్రీనుబాబు నారాయణలు మాట్లాడుతూ ప్రతి ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా దసరా సంబరాలు అత్యంత ఘనంగా నిర్వహిస్తామన్నారు.శ్రీకన్య థియేటర్ వద్ద సింకా గ్రాండ్ లో ఆరోజు ఉదయం 9 గంటల నుంచి అల్పాహారంతో ఈ కార్యక్రమాలు ప్రారంభం కానున్నట్లు చెప్పారు. అనంతరం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, పలు రకాల బహుమతులు పంపిణీ చేయడంతో పాటు లక్కీ డీప్ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అలాగే జర్నలిస్టులకు మిఠాయిలు పంపిణీ తో పాటు కమ్మని విందు భోజనం కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు.జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులు ఆయా సంబరాల్లో పాల్గొని జయప్రదం చేయాలని వీరు కోరారు. జర్నలిస్టుల సంక్షేమంతో పాటు అన్ని పండగలు నిర్వహిస్తున్నట్లు వీరు చెప్పారు.ఇటీవల వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించామన్నారు.

అక్రిడేషన్ ల పై ప్రభుత్వానికి వినతి

చిన్నా మధ్యతరహా పత్రికలకు సంబంధించి అక్రిడేషన్లు జారీ విషయమై కొన్ని నిబంధనలనుసడలించాలని కోరుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ,మంత్రి నారా లోకేష్ లకు వినతి పత్రాలు

అందజేయడం జరిగిందని గంట్ల శ్రీనుబాబు చెప్పారు.ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ విశాఖ జిల్లాకార్యదర్శి జి శ్రీనివాసరావు, డిప్యూటీ కార్యదర్శి సాంబశివరావు వైస్ ప్రెసిడెంట్ లు బండారు శివప్రసాద్, టి.కృష్ణమూర్తి నాయుడు. ఆర్గనైజేషన్ సెక్రటరీలు డి. రవి కుమార్. ,జాయింట్ సెక్రెటరీ రాంబాబు, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

కూకట్పల్లి ప్రెస్ క్లబ్ స్థలం,భవన నిర్మాణం కొరకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకి వినతి పత్రం

-మర్యాదపూర్వకంగా కలిసి అందజేసిన కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య, కార్యవర్గ సభ్యులు.

-కూకట్పల్లి ప్రెస్ క్లబ్ నిర్మాణానికి కృషి చేస్తామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే.

కూకట్పల్లి, ప్రజాస్వామ్యం సెప్టెంబర్ 25 :కూకట్పల్లి ప్రెస్ క్లబ్ స్థలం,భవన నిర్మాణం కొరకు కూకట్పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుకి కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య, కార్యవర్గ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య మాట్లాడుతూ కూకట్పల్లి నియోజకవర్గంలో ప్రెస్ క్లబ్ స్థలము, భవనం లేక ప్రింట్ అండ్ ఎలెక్ట్రానిక్ మీడియా విలేకరులు ప్రెస్ మీట్లు, యూనియన్ మీటింగులు,సమస్యల గురించి చర్చించుకుందామంటే సరైన షెల్టర్ లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలియజేశారు.ఇక్కడ విలేకరుల ఐక్యతా లోపమో మరి ఇంకేదైన కారణమో ఇప్పటి వరకు ఏ విలేకరి ప్రెస్ క్లబ్ కొరకు ఆలోచన చేయలేదు. అలాగే విలేకరులను సంఘటితం చేయలేక పోయారని ఆయన వివరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సానుకూలంగా స్పందిస్తూ కూకట్పల్లి ప్రెస్ క్లబ్ నిర్మాణానికి తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి ఉమ్మడి ప్రెస్ క్లబ్ జాయింట్ సెక్రెటరీ నాగుల అంజిబాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం.లక్ష్మి,

సభ్యులు అనిల్ కిషోర్, బాలాపురం శ్రీధర్ పాల్గొన్నారు.

ఈ లక్షణాలు కనిపిస్తే ఊపిరి తిత్తులు డేంజర్ లో ఉన్నట్లే.. నిర్లక్షం వద్దు సుమా..

ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 25న ప్రపంచ ఊపిరితిత్తుల దినోత్సవంగా జరుపుకుంటారు. ఈ రోజును అంతర్జాతీయ శ్వాసకోశ సంఘాల ఫోరం నిర్వహిస్తుంది. దీని ప్రధాన ఉద్దేశ్యం ఊపిరితిత్తుల ఆరోగ్యంపై అవగాహన పెంచడం, ఊపిరితిత్తుల ఆరోగ్యాన్ని కాపాడుకునేలా ప్రజలను ప్రోత్సహించడం. అంతేకాదు ఉబ్బసం, ఊపిరితిత్తుల క్యాన్సర్ వంటి శ్వాసకోశ వ్యాధుల గురించి అవగాహన కల్పించడం. అయితే ఊపిరి తిత్తుల సమస్యలను ప్రారంభ దశలో మన శరీరం కొన్ని లక్షణాల ద్వారా.. ఊపిరితిత్తులకు జరగనున్న నష్టం గురించి మనల్ని హెచ్చరించడానికి ప్రయత్నిస్తుందని మీకు తెలుసా? అయితే ఆ లక్షణాలను మనం తరచుగా విస్మరిస్తాము. దీంతో ఊపిరితిత్తులు దెబ్బతింటాయి.మారిన జీవ శైలితో పాటు వాతావరణంలో మార్పులు కూడా అనేక వ్యాధులకు కారణం అవుతుంది. ముఖ్యంగా వాయు కాలుష్యం బారిన కొన్ని లక్షల మంది మరణిస్తున్నారని.. ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా 7 మిలియన్ల మంది మృత్యువాత పడుతున్నారని %ఔనూ% వెల్లడిస్తోంది. 10 మందిలో 9 మంది అధిక స్థాయి కాలుష్య కారకాలతో కూడిన గాలిని పీల్చుకుంటున్నారని తెలియజేస్తుంది. రోజు రోజుకీ పెరుగుతున్న కాలుష్యం, ధూమపానం, క్షీణిస్తున్న జీవనశైలి కారణంగా ఊపిరితిత్తుల సమస్యలు పెరుగుతున్నాయి. ఊపిరితిత్తుల నష్టాన్ని ముందుగానే గుర్తించకపోతే.. సమస్య మరింత తీవ్రమవుతుంది. ప్రజలు ఊపితితిత్తుల ఆరోగ్యంపై చాలా అరుదుగా శ్రద్ధ చూపిస్తారు. అయితే మన శరీరం తరచుగా కొన్ని లక్షణాల ద్వారా మనల్ని హెచ్చరిస్తుందని మీకు తెలుసా..!ఊపిరితిత్తుల దెబ్బతినడానికి సంబంధించిన ఈ లక్షణాలను ముందుగానే గుర్తిస్తే.. సరైన చికిత్స తీసుకుంటే ఊపిరితిత్తుల ఆరోగ్యం దెబ్బతినకుండా నిరోధించవచ్చు. ఊపిరితిత్తుల దెబ్బతినడానికి సంబంధించిన లక్షణాలు ఏమిటో ఈ రోజు తెలుసుకుందాం.నిరంతర దగ్గు: దగ్గును సాధారణంగా జలుబు లేదా గొంతు ఇన్ఫెక్షన్ లక్షణంగా పరిగణిస్తారు. అయితే ఇది మూడు వారాల కంటే ఎక్కువ కాలం కొనసాగితే.. దగ్గుని విస్మరించవద్దు. ఊపిరితిత్తుల దెబ్బతిన్న సందర్భాల్లో దగ్గు శ్లేష్మంతో పాటు ఉండవచ్చు. ఇది కొన్నిసార్లు రక్తంతో కూడి ఉంటుంది. ఈ సందర్భంలో దగ్గు పొడిగా లేదా శ్లేష్మంతో నిండి ఉంటుంది. కాలక్రమేణా దగ్గు తీవ్రమవుతుంది.ఇంట్లో రామ చిలుకను పెంచుకోవడం శు భమో? అశుభమో? తెలుసుకోండి..శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది: నడక, మెట్లు ఎక్కడం లేదా తేలికపాటి శారీరక శ్రమలు చేయడం వంటి రోజువారీ కార్యకలాపాలు చేస్తున్నప్పుడు కూడా ఊపిరి ఆడక ఇబ్బంది పడడం లేదా శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిని అనుభవిస్తే.. ఇది ఆందోళన కరమైన విషయం. ఈ లక్షణం ఊపిరితిత్తులు తగినంత ఆక్సిజన్‌ను గ్రహించలేకపోతున్నాయని .. దానిని భర్తీ చేయలేక పోతాయని సూచిస్తుంది. ఇది ఉబ్బసం, ఊపిరితిత్తుల ఫైబ్రోసిస్ లేదా ఊపిరితిత్తుల కణజాలానికి నష్టంతో సంభవించవచ్చు. ఛాతీ నొప్పి లేదా బిగుతు: ఊపిరితిత్తులు ఆరోగ్యంగా లేవు అని చెప్పే మరొక ముఖ్యమైన లక్షణం ఛాతీలో నిరంతర నొప్పి, మంట లేదా ఛాతీలో బిగుతుగా అనిపించడం. బలంగా శ్వాస తీసుకోవడం, దగ్గు లేదా నవ్వు తున్నా నొప్పి తీవ్రమవుతుంది. ఈ నొప్పి ఊపిరితిత్తులలో వాపు, ఇన్ఫెక్షన్ లేదా ఇతర కారణాల వల్ల సంభవించవచ్చు.



ఛాతీ నొప్పిని ఎప్పుడూ తేలికగా తీసుకోవద్దు. ఎందుకంటే ఇది గుండె సమస్యల లక్షణం కూడా కావచ్చు .శ్వాసలో గురక: శ్వాస పీల్చుకునేటప్పుడు లేదా వదిలేటప్పుడు వీజింగ్ అనే శబ్దం వస్తుంది. ఊపిరితిత్తులలోని వాయుమార్గాలు ఇరుకైనప్పుడు లేదా మూసుకుపోయినప్పుడు ఇలాంటి శబ్దం వస్తుంది. ఇది ఆస్తమా, అలెర్జీలు, %జ్వరాణ% లేదా ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్ సాధారణ లక్షణం.అలసట, బరువు తగ్గడం: అధిక అలసట, అనుకోకుండా బరువు తగ్గడం కూడా ఊపిరితిత్తుల నష్టానికి ముఖ్యమైన సంకేతం కావచ్చు. ఊపిరితిత్తులు శరీరానికి తగినంత ఆక్సిజన్‌ను సరఫరా చేయలేనప్పుడు, శరీర శక్తి స్థాయిలు తగ్గుతాయి.ఇది నిరంతర అలసట, బలహీనతకు దారితీస్తుంది. ఇంకా శరీరం శక్తిని అందించడానికి కండరాలు,కొవ్వును విచ్ఛిన్నం చేయడం ప్రారంభిస్తుంది. దీని వలన అకస్మాత్తుగా బరువు తగ్గడం జరుగుతుంది. మరిన్ని లైఫ్ స్టైల్ న్యూస్ కోసం క్లిక్ చేయండి..

'ఏక్ దిన్, ఎక్ సాత్, ఏక్ గంట' స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం

భీమునిపట్నం, ప్రజాస్వామ్యం న్యూస్ మహా విశాఖ నగరపాలక సంస్థ కమీషనర్ ఆదేశాలు మేరకు భీమిలి జోన్ - %×% భీమిలి పరిధిలో భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా "ఏక్ దిన్, ఎక్ సాత్, ఏక్ గంట" కార్యక్రమమును జోన్ 1 పరిధిలో గల నాలుగు వార్డులలోను నిర్వహించటం జరిగింది. నాలుగో వార్డులో ఉన్న రామాద్రి వద్ద జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు పాల్గొని బీచ్ లో ఉన్న చెత్తను తొలగించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు, శానిటరీ సూపర్వైజర్ బి మహాలక్ష్మి నాయుడు, శానిటేషన్ సిబ్బంది, సచివాలయాల సిబ్బంది, జోనల్ సిబ్బంది మరియు స్థానికులు పాల్గొన్నారు.

మహిళలకు ఉచిత కంప్యూటర్ శిక్షణ ప్రారంభం

భీమునిపట్నం, ప్రజాస్వామ్యం న్యూస్ స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ తమ సేవా కార్యక్రమాల్లో భాగంగా మహిళలకు ఉచిత కంప్యూటర్ శిక్షణ ను గురువారం ప్రారంభించారు. కలిగొట్ల వారి వీధి లో ఉన్నటు వంటి స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ శిక్షణా కేంద్రంలో ఈ శిక్షణా కేంద్రాన్ని ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరాం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 వ తరగతి పాసైన పేద విద్యార్థినులకు ఈ శిక్షణ ప్రారంభించడం జరిగిందని, ఇది తమ సంస్థ తరపున 10 వ శిక్షణా కేంద్రం అని తెలిపారు. ఈ శిక్షణలో 30 మంది విద్యార్థినులు చేరడం జరిగిందని, ఇంకా ఎవరైనా ఆసక్తి గల విద్యార్థినులు ఉంటే దిగువ తెలిపిన 9643222666 ఫోన్ నెంబర్ లో సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమం లో టీడీపీ నాయకులు గంటా నూకరాజు, సత్య సాయి సేవాసమితి అధ్యక్షులు బాల, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

బంగారు మైసమ్మ ఆలయం వద్ద నే సద్దుల బతుకమ్మ వేడుకలు

మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయండి

- కమిషనర్- ఎ.శైలజ

మేడ్చల్ జిల్లా బోడుప్పల్ సెప్టెంబర్ 25, ప్రజాస్వామ్యం న్యూస్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకముగా నిర్వహిస్తున్న బతుకమ్మ వేడుకలు బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బంగారు మైసమ్మ ఆలయం వద్ద 27, శనివారం రోజున సాయంత్రం సద్దుల బతుకమ్మ సంబరాలు నిర్వహించడం జరుగుతున్నది. కావున పట్టణ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కమీషనర్ ఎ. శైలజ, మహిళాలు బతుకమ్మలతో ఆటలు పాటలు ఆడాలని కోరినారు.

బోడుప్పల్ అంబేద్కర్ నగర్ లో దసరా ఆయుధ పూజ

ఉరాటి మహేష్ ఆధ్వర్యంలో డ్రైవర్, కండక్టర్ కి సన్మానం

మేడ్చల్ జిల్లా బోడుప్పల్ సెప్టెంబర్ 25, ప్రజాస్వామ్యం న్యూస్

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ అంబేద్కర్ నగర్ కాలనీ నుండి మెహిదీపట్నం వెళ్లే బస్సు 113 %వీ%, కు దసరా సందర్భంగా ఆయుధ పూజ కార్యక్రమం చేయడం జరిగింది. బస్సు డ్రైవర్ %డ% కండక్టర్ భాగ్యలక్ష్మి కి శాలువా తో సన్మానించినారు. ఈ సందర్భంగా అంబేద్కర్ నగర్ కాలనీ అధ్యక్షులు ఉరాటి మహేష్, మాట్లాడుతూ.. దసరా పండుగ సందర్భంగా ప్రతి వాహనాన్ని యంత్రాలను, పరికరాలను శుభ్రపరిచి, అలంకరించి పూజిస్తారు. మన కోసం, మన సంతోషాల కోసం, మన విజయం కోసం పనిచేసే ఆయుధాలకు ఎలాంటి ప్రమాదం జరగకుండా ఉండేందుకు, మనకు మరింత విజయాన్ని అందించేందుకు దసరా సాంప్రదాయ ప్రకారం హిందువులంతా ఆయుధ పూజా కార్యక్రమం చేస్తారని తెలిపినారు. రవాణా లో అతి ముఖ్యమైనది బస్సు, అనేక ప్రజలను సురక్షితంగా గమ్యానికి చేరుస్తున్న ప్రతి వాహనాన్ని పూజించాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వనజా, ఉమా, రాజేశ్వరి, సుస్మితా, మిగతా మహిళా సోదరీ మణులు ప్రయాణికులు, అంబేద్కర్ నగర్ కాలనీ కమిటీ సభ్యులు నాగయ్య పల్లి మల్లేష్, బుద్దా నాయక్ , సుంకరి రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

నవరాత్రి ఉపవాసంలో సాబుదానా

తింటున్నారా..? నిపుణులు ఏం చెబుతున్నారో తెలిస్తే..

నవరాత్రి ఉపవాస సమయంలో ఎక్కువగా సబుదాన తినడం వల్ల కలిగే ఆరోగ్యం తీవ్ర ప్రభావం ఉంటుందని చెబుతున్నారు. నవరాత్రి ఉపవాసంలో సాబుదాన తినడం వల్ల కలిగే దుష్ప్రభావాలు పోషకాహార నిపుణురాలు కిరణ్ కుక్రేజా తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఒక వీడియోను షేర్ చేశారు. అందులో నవరాత్రి ఉపవాస సమయంలో చేసే కొన్ని తప్పులు మీ ఆరోగ్యానికి ఎలా హాని కలిగిస్తాయో హైలైట్ చేశారు.నవరాత్రి సమయంలో చాలా మంది ఉపవాసం ఉంటారు. కొందరు ఒకటి లేదా రెండు రోజులు ఉపవాసం ఉంటారు. మరికొందరు మొత్తం తొమ్మిది రోజులు ఉపవాసం ఉంటారు. అయితే, ఉపవాసంలో అనేక రకాల ఆహారాలు ఉండవు. బదులుగా, బంగాళాదుంప చాట్, బంగాళాదుంప కూర, సబుదాన కిచిడి లేదా బుక్వీట్ పిండి రోటీలు వంటి కొన్ని వంటకాలను మాత్రమే తీసుకుంటూ ఉంటారు. ముఖ్యంగా చెప్పాలంటే, ఉపవాస భోజనంలో సాబుదాన తప్పనిసరిగా ఉంటుంది. అయితే, దీనిని ఎక్కువగా తినడం ఆరోగ్యానికి హానికరం అంటున్నారు ఆరోగ్య నిపుణులు.. కాబట్టి, నవరాత్రి ఉపవాస సమయంలో సాబుదాన తినడం గురించి పోషకాహార నిపుణులు ఏం చెబుతున్నారో ఇక్కడ తెలుసుకుందాం..